# మానవ వికాస వేదిక

## తెలంగాణా రాష్ట్ర రెండవ రాష్ట్ర మహా సభలు

## కోదాడ ,సూర్యాపేట జిల్లా ,2017 -సెప్టెంబర్ 9,10తేదీలు

******

## సర్వ సభ్య సమావేశానికి న 2017- 09-10సమర్పిస్తున్న

## <u>కార్యదర్శి నివేదిక</u>

**మా.వి.వే. సభ్యులారా! శ్రేయోభిలాషులారా!**

2004 , సెప్టెంబర్ 12 న మనం మానవ వికాస వేదిక ను స్థాపించుకొని, 2005 జనవరి లో తొలి రాష్ట్ర మహాసభ ను జరుపుకొన్నాం. అప్పటినుండే మనకొక స్పష్టమైన ప్రణాళిక, కార్యాచరణ ఏర్పడ్డాయి. కొద్ది మందిమే అయినా అంకిత భావం గల కార్యకర్తలతో ఆశయ సాధన కోసం శక్తి కొలదీ పోరాడుతున్నాం. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ గా ఉన్నప్పుడు 2005,2008,2010 ,2013 సంవత్సరాల్లో ఉమ్మడి రాష్ట్ర మహా సభలను జరుపుకొని, 2015 లో తెలంగాణా మొదటి రాష్ట్ర మహాసభను హైదరాబాద్ లో నిర్వహించుకొన్నాం. మహాసభకు మహాసభకు మధ్య నున్న కాలంలో మనం ఎం చేసాం అనేదాన్ని సమీక్షించు కోవటానికి కార్యదర్శి నివేదికను ప్రతి మహాసభలోనూ ప్రవేశ పెడుతున్నాం, ఆ సంప్రదాయాన్ని పాటిస్తూ ఇప్పుడు 2015 సెప్టెంబర్ నుండి, ఇప్పటి వరకు మా.వి.వే.తెలంగాణా శాఖ సభ్యులు పాల్గొన్న సభలను, చేసిన కార్యక్రమాలను సంక్షిప్తంగా మీ ముందుంచుతున్నాను.

### <u>2015 సెప్టెంబర్ నుండి 2016 ఆగస్ట్ వరకు</u>

1. **12,13-09-2015** :- తెలంగాణా రాష్ట్ర తొలి రాష్ట్ర మహాసభలు హైదరాబాద్ ట్యాంక్ బండ్ సమీపంలోని యూత్ హాస్టల్ లో జరిగాయి.చందనాచక్రవర్తి,బాబు గోగినేని, టి. రమేష్,బొర్రా గోవర్ధన్,జంప కృష్ణా కిశోర్, మొదలైన ప్రముఖులు పాల్గొన్నారు.
2. **20-09-2015:**- కులనిర్మూలన సంఘం విడుదల చేసిన 'కాస్ట్ లెస్ కపుల్స్ డైరెక్టరీ 'విడుదల సభలో మా.వి.వే. సభ్యులు పాల్గొన్నారు. సాంబశివ రావు ప్రసంగించారు.
3. **20-09-2015:**- ప్రగతి శీల ప్రజావేదిక , నెల్లూరు వారు.నిర్వహించిన ' పెరియార్ 136 వ జయంతి ' సభలో ఎన్.విక్రం , స్వరాజ్యలక్ష్మి పాల్గొని ఉపన్యసించారు.
4. **24,25-10 -2015:**- మా.వి.వే .ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధమ మహాసభలు విజయవాడ లో జరిగాయి. తెలంగాణా నుండి పలువురు నాయకులు పాల్గొన్నారు.